# ఉపనయన సంస్కార సంక్షిప్త పరిచయం



ॐ भूर्भुव स्वः तत्सवितुर्वरेण्यं भर्गे देवस्य

धीमहि धियो यो नः प्रचोदयात् ।

श्री वेदभारती

డా॥ రేమెళ్ళ అవధానులు

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | ఉపనయన సంస్కార విశేషాలు | 6 |
| 2. | ఉపాకర్మ విశిష్టత | 28 |
| 3. | వేద ప్రశంస | 35 |
| 4. | సంకల్పములోని కాలమునకు చెందిన అంశములు | 42 |
| 5. | త్రికాల సంధ్యావందనమ్ | 47 |
| 6. | అగ్నికార్యమ్ | 84 |
| 7. | యజ్ఞోపవీతధారణ విధానము | 90 |

# ముందుమాట

1. ఒక వస్తువుకు, **"ఉన్న మాలిన్యాన్ని తొలగించడానికి, లేని సుగుణాలను తీసుకురావడానికి"** చేసే ప్రక్రియను **"సంస్కారం"** అంటారు.

ఉదాహరణకు, ఒక వ్యక్తి స్నానం చేయడం అనే ప్రక్రియ ద్వారా, శరీరానికి ఉన్న మాలిన్యాన్ని తొలగించుకోగలుగుతాడు. ఇక్కడ స్నానం చెయ్యడం అనే ప్రక్రియ ఒక సంస్కారం.

అదే విధంగా శరీరానికి పరిమళ ద్రవ్యాలను (పౌడరు, సెంటు మొదలైన పదార్థాలను) వినియోగించడం ద్వారా, శరీరానికి పూర్వం లేని సుగంధం ఏర్పడుతుంది. ఇక్కడ పరిమళ ద్రవ్య సేవనం అనే ప్రక్రియ ఒక సంస్కారం. ఈ ఉదాహరణలో సూచించినవి శరీరానికి చేసే సంస్కారాలలో కొన్ని మాత్రమే!

2. ఇదే విధంగా సనాతన ధర్మాన్ని ఆశ్రయించే ప్రతి జీవికి చేయవలసిన సంస్కారాలను మన మహర్షులు ఎప్పుడో కనుగొన్నారు. ఉపనయనం అనేది ఈ విధమైన సంస్కారాలలో ఒకటి.

3. **ఈ ఉపనయనం మనిషిలో ఉండే అజ్ఞానాన్ని తొలగించి, జ్ఞానాన్ని ప్రసాదించే ప్రక్రియను ప్రారంభించడం ద్వారా, ఉత్తమమైన, ఉన్నతమైన లక్ష్యాలు గల అసలు జీవితాన్ని ప్రారంభించునట్లు చేస్తుంది. ఈ విధంగా ఈ జన్మలోనే మరొక జన్మను ఇచ్చి, "ద్విజత్వాన్ని" అనుగ్రహిస్తుంది. అందుకే, ఉపనయన సంస్కారం చాలా ప్రసిద్ధి పొందింది.** అనాదిగా వస్తున్న సనాతన ధర్మానికి పట్టుగొమ్మ, ఈ ఉపనయనం.

4. అటువంటి ఈ ఉపనయనము చాలా మంది విషయంలో, వివాహానికి ముందు చేయవలసిన తంతుగా మారిపోయింది. కాని దీనిని భక్తితో ఆచరించాలని భావించే శ్రద్ధాళువులు ఇంకా అక్కడక్కడ కనబడుతున్నారు.

5. అయితే శ్రద్ధ, ఆసక్తి కలవారిలో కూడ చాలమందికి ఉపనయన కార్యక్రమంలో ఏమేమి అంశాలు ఉంటాయో తెలియదు. ఉపనయనం జరుగుతూ ఉంటే, అక్కడ ఏమి జరుగుతోందో ఎవరికీ తెలియట్లేదు.

6. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని, ఉపనయనంలో ఉండే ప్రధాన ఘట్టాలను ఈ చిన్ని పుస్తకం ద్వారా సంక్షిప్తంగా పరిచయం చేస్తున్నాము.

7. ఇక్కడ ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఉపనయనాన్ని వివరించే అనేక గ్రంథాలు పూర్వం వెలువడ్డాయి. ఇప్పుడు కూడా వెలువడుతున్నాయి. అయితే చల్లని చూపుల తల్లి గాయత్రీ దేవి అనుగ్రహం పొందడానికి **"శ్రీ వేదభారతి"** వంతుగా ఈ చిన్ని ప్రయత్నం!

8. అందరూ దీనిని సహృదయంతోఆదరిస్తారని భావిస్తూ ...

'దత్తజయంతి'
10-12-2011

**డా॥ రేమెళ్ళ అవధానులు**
9489459316

# ఉపనయన సంస్కార విశేషాలు

## పరిచయం

1) చూసిన వస్తువు దగ్గరకు తీసుకొని వెళ్ళగలిగేది కనుక కంటికి "నయనం" అనే పేరు వచ్చింది.

"నయతి ఇతి నయనమ్!"

అంటే, పొందవలసిన వస్తువు దగ్గరకు జేర్చగలదు అని భావం.

2) 'ఉప' అంటే 'సమీపము' అని అర్థం.

3) పరమాత్మను గూర్చిన జ్ఞానాన్ని బోధించే వేదమునకు సమీపముగా జేర్చగలదు కనుక "ఉపనయనం" అనే పేరు వచ్చింది.

4) ఉపనయన సంస్కారాన్ని పొందిన వటువును "బ్రహ్మచారి" అంటారు. ఇక్కడ "బ్రహ్మ" అంటే వేదము అని అర్థం. వేదములో చెప్పబడిన విషయములను యథావిధిగా ఆచరించవలసిన వ్యక్తి గనుక బ్రహ్మచారి అనే పేరు వచ్చింది.

5) ఉపనయనం కార్యక్రమంలో చాలా అంశాలు ఉన్నాయి.

**అందులో కొన్ని ప్రధానమయినవి :**

1. సంకల్పం
2. రక్షాబంధనం
3. పుణ్యాహవాచనం
4. లౌకికాగ్ని ప్రతిష్ఠాపనం
5. యజ్ఞోపవీతధారణం
6. నాందీ దేవతా సమారాధనం
7. పంచశిఖలు
8. కర్ణవేధ (చెవులు కుట్టించుట) :
9. వస్త్ర, మేఖలా, అజినధారణం
10. వటువు రక్షణ కొరకు దేవతలకు అప్పగింతలు
11 సుముహూర్తం
12. బ్రహ్మోపదేశం
13. హోమాలు
14. గాయత్రీ మంత్రోపదేశం
15. గాయత్రీ మంత్ర విశిష్టత
16. పాలాశదండ ధారణం
17. గురుదక్షిణ
18. సూర్యోపస్థానం
19. కొన్ని వాగ్దానాలు / ప్రమాణాలు
20. భిక్షాచర్యం
21. సంధ్యావందనం
22. అగ్నికార్యం
23. మేధాజననం
24. ఆశీర్వచనం